# కర్మల సవరణ గూర్చి హితోపదేశము

ప్రసంగము

హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్

ఖలీఫతుల్ మసీహిస్సాని

రజియల్లాహు తఆలా అన్హు

ప్రచురణ

**నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్**



# కర్మల సవరణ గూర్చి హితోపదేశము

(16 ఫిబ్రవరి 1919 తేదీన చేసిన ప్రసంగము)

☼

**హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్హు**

☼

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

☼

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

Karmala Sawarana Gurchi Hitopadeshamu
(Islahe Aamal ki Talqeen)
Urdu By
(Hadhrat Khalifatul Masih II)
on 16 Feb 1919

Telugu Translation
Hafiz Syed Rasool Niyaz

First Edition : 2017

Copies : 1000

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

# విషయ సూచిక


| క్ర.సం | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1. | జంతువు – మానవుని జీవితములో వ్యత్యాసము | 1 |
| 2. | ఏ కదలిక వృధా కాదు | 2 |
| 3. | ఆధ్యాత్మిక ప్రపంచ అలలు | 2 |
| 4. | సందేశహరుల ఉనికితో అలలు | 2 |
| 5. | హజ్రత్ మూసా (అ) కాలపు అల | 3 |
| 6. | రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు అల | 4 |
| 7. | సందేశహరుల ద్వారా పుట్టే అలల అంగీకారము | 4 |
| 8. | ఆధ్యాత్మిక అల గుప్త ప్రభావము | 5 |
| 9. | అన్యారాధన ధోరణి | 5 |
| 10. | అన్యారాధన ధోరణితో దైవ ఏకత్వ పోటీ | 6 |
| 11. | రసూలె కరీం (స.అ.స) దైవ ఏకత్వ ధోరణి ప్రభావము | 6 |
| 12. | మానవుని హృదయములో కలుగు ఏ ధోరణి వృధా కాదు | 9 |
| 13. | ఒకరి హృదయము నుండి వెలువడు ధోరణి మరొకరి హృదయమును ఎలా ప్రభావితము చేయును | 9 |
| 14. | ఏ వ్యక్తి తనను తాను బాధ్యతారహితునిగా భావించకూడదు | 11 |
| 15. | ఖుర్ఆన్ నుండి గుప్త అలల నిరూపన | 12 |
| 16. | సత్యవంతుల సాంగత్యములో కూర్చొను ఆదేశము | 13 |
| 17. | సామీప్య ప్రభావము | 14 |
| 18. | సంస్కర్తల అవతరణనకు కారణము | 15 |

| క్ర.సం | శీర్షికలు | పుట |
|---|---|---|
| 19. | ఘోర తప్పిదమునకు పాల్పడే వ్యక్తి | 15 |
| 20. | విశ్వాసి జాగ్రత్త పడవలెను | 15 |
| 21. | ఉద్దేశము, కర్మలో వ్యత్యాసము | 16 |
| 22. | విశ్వాసి స్థాయి | 17 |
| 23. | హృదయముల సంస్కరణ అన్నిటికంటే ముఖ్యము | 17 |
| 24. | హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ద్వారా వెలువడిన తరంగము | 19 |
| 25. | హృదయముల సంస్కరణ వలన ఇస్లాం ప్రచారము సులభమగును | 20 |
| 26. | హృదయ పరిశుభ్రత ఫలితము | 21 |
| 27. | హృదయమును పరిశుభ్రము చేయు మార్గము | 22 |
| 28. | హృదయము పరిశుభ్రమైనచో ఏమి జరుగును | 23 |
| 29. | నేటి క్లిష్టమైన పరిస్థితి | 23 |
| 30. | ఇస్లాం ప్రగతిపైనే ముస్లిముల ప్రగతి ఆధారపడియున్నది | 24 |
| 31. | ఇది విశ్రాంతి తీసుకోవలసిన సమయము కాదు | 25 |
| 32. | లాహౌర్ జమాఅత్‌కు ఉపదేశము | 26 |


❖❖❖

# తొలి పలుకులు

16 ఫిబ్రవరి 1919 తేదీన హజ్రత్ మియాఁ చరాఘ్‌దీన్ లాహెూర్ గారి గృహములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఈ ప్రసంగము చేసిరి. ఇందులో వారు ఆత్మ పవిత్రత, ఆధ్యాత్మిక సంస్కరణ వైపు సూచించుచు ఇట్లనిరి.

"బాహ్య ప్రపంచములో అలలు వీచినట్లే ఆధ్యాత్మిక ప్రపంచములో కూడ అలలు వీచును. ఒక్కో సారి అవి ఎంత స్పష్టముగా యుండుననగా మానవుడు వాటిని తిలకించును. మరొకసారి ఈ తీగరహితమును తెలుసుకొను పరికరం యున్నవారికే తెలిసినట్లు ఇవి తెలియును."

సందేశహరుల ఆగమనముతో పెద్ద పెద్ద తరంగములు ఏర్పడును. హజ్రత్ నూహ్ (అ), హజ్రత్ ఇబ్రాహీమ్ (అ), హజ్రత్ మూసా (అ), హజ్రత్ ఈసా (అ) తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఏర్పడిన తరంగములు ప్రపంచమును తన వైపు ఆకర్షించినవి. హజ్రత్ నబీ అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఏర్పడిన తరంగములు ప్రత్యేకంగా ఆన్యారాధన నుండి ప్రపంచమునకు విముక్తి కల్పించుటకు ప్రభావము చూపినాయి.

హృదయములో ఏర్పడిన ఏ తరంగము కూడ వృధా కాదు. దాని ప్రభావము దూర దూరము వరకు చేరును. ఇతరుల హృదయములను ప్రభావితం చేయుచుపోవును. గుప్త తరంగములు ప్రభావము వేయునను నిరూపన పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నాస్ అధ్యాయములో గలదు. ఈ వివేకము వలన كُوْنُوْا مَعَ الصّٰدِقِيْنَ (అత్తౌబహ్:119) లో సత్యవంతుల సాంగత్యములో యుండాలను ఆదేశము గలదు. ఎందుకనగా కాలము పరంగా లేదా శారీర పరంగానైనను సామీప్య ప్రభావము పడును. పవిత్ర ఖుర్ఆన్ ప్రభావము ప్రజల హృదయములపై నేరుగా పడాలనే ఉద్ధేశము తోనే అల్లాహ్ తఆలా ఇస్లాంలో సంస్కర్తలను పంపెను. విశ్వాసులు ఎంతో జాగ్రత్త పాటించవలెను. విశ్వాసి తన ప్రతి కార్యమును, పనిని చేసేటప్పుడు, ప్రతి విషయము మాట్లాడేటప్పుడు అతి జాగ్రత్తను పాటించవలెను. ఎల్లప్పుడు సత్యాలోచన, సదుద్ధేశము కలిగియుండవలెను. హజ్రత్ ఉమర్ రజి. ఇట్లనిరి. نِيَّةُ الْمُؤْمِنِ خَيْرٌ مِّنْ عَمَلِهٖ

అనగా విశ్వాసి ఉద్దేశము అతని కర్మ కంటే గొప్పది.

"అన్ని రకాల తమ ఆలోచనలు, ఉద్దేశములను పూర్తిగా అదుపులో వుంచుకున్న వ్యక్తియే విశ్వాసి. తమ హృదయములో మంచి, పుణ్య ఆలోచనలకు చోటు కల్పించును. దుష్టత్వమును నివారించును. ఇదేదో కష్టమైన విషయము కాదు. అల్లాహ్ తఆలా వైపు మానవుడు మోకరిల్లినప్పుడు హృదయము తానంతట తానే అదుపులోకి వచ్చును."

కనుక మన జమాఅత్ సభ్యులకు అతి ముఖ్యమైన, అనివార్యమైనదేమనగా తమ ఆలోచనలను, తమ ఉద్దేశములను సంస్కరించుకొనవలెను, తమ హృదయములను సంస్కరించుకొనవలెను. మన హృదయములు పరిశుభ్రమైనచో, సంస్కరించబడినచో మన విశ్వాసాలకు నమ్మకము, స్థిరత్వము ఏర్పడి మనమెక్కడ కూడ వెనుకడుగు వేయలేము.

ఈ క్రింది ఉపదేశముతో వారు ఈ ప్రసంగమును ముగించిరి.

"ముందుగా తమ హృదయములను, కర్మలను సంస్కరించుకొనుము. అనంతరం తమ బాధ్యతలను గుర్తించుము. మీరు ఈ బాధ్యతలను సంపూర్ణ రీతిలో నిర్వర్తించినచో నిశ్చయముగా బహుమానములు పొందు ద్వారము మీ కొరకు తెరువబడినదని భావించుము. ఇస్లాం, ఈ సంస్థ అభివృద్ధి కొరకు నిర్విరామంగా సేవలు చేయుటకు అల్లాహ్ తఆలా తామందరిని అనుగ్రహించుగాక!"

ఈ పుస్తకమును గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు తెలుగులో అనువదించగా గౌ॥ షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్, గౌ॥ ముహమ్మద్ జావేద్ అహ్మద్ గార్లు పునఃపరిశీలన, అక్షర దోషాలను సవరించిరి. (ప్రూఫ్‌రీడింగ్ చేసిరి). అల్లాహ్ వారందరికి ఉత్తమ ప్రతిఫలము నొసంగుగాక!

సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారి ఈ ఉపదేశములను పాటించి, పాటింపజేయుటకు, సంస్థ కార్యక్రమములలో వేగమును తీసుకొచ్చుటకు అల్లాహ్ మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

*నాజిర్ నష్రో ఇషాఅత్*
*ఖాదియాన్*

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ

# కర్మల సవరణ గూర్చి హితోపదేశము

**(16 ఫిబ్రవరి 1919 తేదీన మియాం చరాఫ్‌దీన్ లాహోర్ గారి గృహములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. చేసిన ప్రసంగము)**

హుజూర్ ఫాతిహా అధ్యాయము పఠించి ఇట్లు ఉపదేశించిరి.

గ్రహించు, గమనించు వారి కొరకు మానవుని జీవితము, అతని మరణములో అతని కొరకు ఒక గొప్ప గుణపాఠము గలదు.

**జంతువు – మానవుని జీవితములో వ్యత్యాసము:**

మనము మానవున్ని చూచినప్పుడు అతని జీవితము, ఇతర పశువుల జీవితములలో ఒక పెద్ద వ్యత్యాసమును పొందెదము. ఇతర పశువుల జీవితము పరస్పరము మానవుని జీవితము వలె ముడిపడి లేదు. పశువులలో అధికాధికముగా ఒక ఆడ మగ అవసరముండును. ఇంత కంటే ఎక్కువ సంబంధము, సంప్రదించు అవసరము యుండదు. చిన్న స్థాయి గల ప్రాణుల విషయానికి వచ్చినచో ఒకే ప్రాణిలో ఆడ మగ శక్తి యుండును. కాని వాటి కంటే పెద్ద వాటిలో ఆడకు మగ అవసరముండును, మగకు ఆడ అవసరముండును. ఇంత కంటే ఎక్కువ మూడవ ప్రాణి అవసరముండదు. కాని మానవున్ని దేవుడు ఎలా పుట్టించినాడనగా అతని గురించి ఒక్కరిద్దరి ప్రశ్న కాదు అతని అవసరాలు ఎంత విశాలమైనవనగా మానవులందరి కదలికల ప్రభావము అతనిపై పడును. ఎంతో సూక్ష్మమైన మార్పు వాస్తవానికి అతి చిన్న మార్పు అయినను ప్రభావముల రూపంలో విస్తృతమై ప్రపంచమంతటా వ్యాపించును. అనేక ప్రభావములు స్పష్టముగా కనిపించవు కాని

యదార్థముగా మానవుని కర్మలు, ఆలోచన, సంభాషణ, కదలికలపై పెద్ద ప్రభావము చూపును. కొన్ని ప్రభావములు స్పష్టముగా కూడ కనిపించును.

**ఏ కదలిక వృథా కాదు:**

ఈ విషయములను అర్థము చేసుకొనుటకు ప్రజలలో ఇప్పుడున్నంత ప్రతిభ ఇంతకు ముందు లేకుండెను. ఎందుకనగా ఇప్పుడు ప్రకృతి సూత్రముల ద్వారా అతి సూక్ష్మాతి సూక్ష్మ ప్రభావము కూడ వృధా కాదని తెలుసుకోబడినది. ఏ కదలిక వృథా కాదనే సూత్రముపై ఆధారపడే తీగరహిత విద్యుత్తు సందేశము పంపుటను కనుగొనిరి. అనగా దీని అలలు వీచి ఒక ప్రాంతము నుండి మరో ప్రాంతమునకు చేరును.

**ఆధ్యాత్మిక ప్రపంచ అలలు:**

బాహ్య ప్రపంచములో అలలు వీచినట్లే ఆధ్యాత్మిక ప్రపంచములో కూడ అలలు వీచును. ఒక్కో సారి అవి ఎంత స్పష్టముగా యుండుననగా మానవుడు వాటిని తిలకించును. మరొకసారి ఈ తీగరహితమును తెలుసుకొను పరికరం యున్నవారికే తెలిసినట్లు ఇవి తెలియును.

**సందేశహరుల ఉనికితో అలలు:**

పెద్ద పెద్ద అలలు సందేశహరుల ఉనికితో పుట్టును. వారి ద్వారా పుట్టే అలలు తమ తమ సామర్థ్యమును బట్టి ఒక్కొక్క రాష్ట్రము, ఒక్కొక్క దేశము లేదా ప్రపంచమంతటా వ్యాపించును. ఇటువంటి అలలు ప్రపంచములో అనేక సార్లు వ్యాపించినవి, అనేకులు వాటిని గ్రహించిరి. చాలా ప్రాచీన చరిత్ర అందుబాటులో లేదు. కాని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా హజ్రత్ నూహ్ అలైహిస్సలాం స్థితి తెలియును. వాస్తవానికి వారు ఇబ్బందులకు గురిచేయబడిరి. వారిని రక రకాలుగా బాధించినారు. అయినను వారిలో ఎటువంటి శక్తి యుండెననగా వారి ద్వారా వెలువడే అలను అనేక మంది చూచినారు, గ్రహించినారు. ఇదే విధముగా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం కాలంలో అల లేచినది. అది ఒక విశాల భూభాగమును ఆవహించెను.

**హజ్రత్ మూసా (అ) కాలపు అల:**

గ్రహించబడిన అన్నిటికంటే పెద్ద అల మూసా అలైహిస్సలాం కాలములో పుట్టినది. ఎంత అల్ప స్థాయి నుండి వారు జాతిని తీసిరో గమనించుము. ఎంతటి క్రూర, ఘోర శత్రువుల ఆధీన్యము నుండి వారిని విడిపించినారు. బాహ్యముగా హజ్రత్ మూసా అలైహిస్సలాం వద్ద సైన్యము లేదా మరో రకమైన శక్తి లేకుండెను. కాని వారి హృదయములో అల్లాహ్ తఆలా విధేయత, వినమ్రత కొరకు నిండియున్న శక్తి వలన పుట్టిన అల వారి జాతిలో జీవము పోసెను. ఆ జాతి ఎంతగా దిగజారిపోయెననగా ఒక ఖిబ్తీ (జాతి) చూపు ఈ జాతిలోని ఒక వ్యక్తిపై పడినచో అతన్ని హత్యార్హుడిగా తీర్మానించేవారు. రాజు బయటికి వచ్చినప్పుడు ఎవరి చూపు తనపై పడకూడదని ముఖముపై ముసుగు ధరించేవాడు. ఒక జాతికి ఇంతకంటే ఘోర అవమానమేముండును ? ఏ వస్తువును ముస్లిములు తాకుతారో అది అపవిత్రమగునని నేడు హిందువులు అంటున్నారు. ఇందుకు ముస్లిములు అసహ్యించుకొందురు, కోపగించుకొందురు. ఒక రకంగా వారి కోపము సమంజసముగా యుండును. కాని ఇస్రాయీల్ సంతతిని ఎంత నీచముగా భావించేవారనగా రాజు కూడ వారిని చూచుటను అసహ్యించు కునేవాడు. ముఖమును కప్పుకొని వచ్చేది. ఇస్రాయీల్ సంతతివారు తమ అవమానమును కప్పిపుచ్చుకొనుటకు ఫిర్‌ఔన్‌లు కుష్టురోగులు. అందుకే ముఖముపై ముసుగు వేసుకొని బయటికి వచ్చుచున్నారని అనేవారు. కాని అపవిత్ర ఇస్రాయీల్ సంతతిపై చూపు పడకూడదని ముసుగు ధరించేవారని చరిత్ర తెలుపుచున్నది. ఎవరైతే ఇంత నీచముగా భావించబడిరో, ఇటుకలు సిద్ధము చేయబడే అల్ప స్థాయి పనులు వారితో చేయించబడెనో, ఎలాంటి ఆందోళన, అయిష్టతతో ఇటువంటి పనులు చేసేవారో, ఈ అవమానము నుండి తప్పించు కొనుటకు ఎప్పుడైనా ఉద్రేకము ఏర్పడినను అది వెంటనే అణచి వేయబడెను. అనంతరం ఇదే విధముగా స్వభావిక నీచత్వముతో పనిచేయుచుండిరి. ఇంతటి దిగజారిన, నీచ జాతిలో హజ్రత్ మూసా

అలైహిస్సలాం అవతరించిరి. వారి ద్వారా ఎటువంటి అల వెలువడినదనగా వ్యాపించుచు క్రమేణ చాలా దూరము చేరినది. ఆ తరువాత దాని ప్రభావము కనిపించకున్నను ఏ అల ప్రభావరహితము కాదని నేను తరువాత నిరూపింతును. ఆ తరువాత చిన్న చిన్న అలలు పుట్టినవి. కాని 13 వందల సంవత్సరముల తరువాత ఒక అద్వితీయ అల పుట్టి ప్రపంచములోని అధిక భాగములో వ్యాపించినది.

**రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు అల:**

అన్నిటికంటే చివరలో, అన్నిటికంటే పెద్ద అల రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా పుట్టినది. అప్పుడు ప్రజలు నిర్లక్ష్యముతో అంధకారములో సంచరించుచుండిరి. అందరిని మృత్యువు వశపరచు కొనెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అల్లాహ్ తఆలా ఆధ్యాత్మిక నదిలో ఉద్రేక పూరిత అలను పుట్టించెను. అది ఒక పరిమిత కాలము, ప్రత్యేక ప్రాంతమునకు సంబంధించినది కాక సర్వ ప్రపంచమునకు సంబంధించినది. ఇది అరబ్ దేశములో పుట్టినను బాహ్య రూపములో స్థాయి, దశలో ఎలాంటి ప్రాముఖ్యత కలిగి లేకుండెను. కాని దైవానుగ్రహముతో క్రమేణ వ్యాపించుచు ప్రపంచమంతటా వ్యాపించినది. ఇది దాని బాహ్య ప్రభావము. ప్రపంచమునకు కనిపించుచున్నది, ప్రతి వ్యక్తి విశ్వాసుడైనను అవిశ్వాసుడైనను దీనిని గ్రహించుచున్నాడు. ఐరోపా చరిత్రకారులతో సహా ఇస్లాం చరిత్రకారులు కూడ, యూదులు కూడ, క్రైస్తవులు కూడ దీనిని అంగీకరించుచున్నారు.

**సందేశహరుల ద్వారా పుట్టే అలల అంగీకారము:**

హజ్రత్ మూసా (అ) దైవ సందేశహరులని ప్రపంచము నమ్మినా నమ్మకపోయినా హజ్రత్ మూసా ద్వారా ఒక అల వెలువడి ఇస్రాయీల్ సంతతి మొత్తములో వ్యాపించిన విషయమును ఏ జాతి నిరాకరించలేదు. హజ్రత్ మసీహ్ దైవ సందేశహరులని నిరాకరించవచ్చును కాని వారి కాలములో కూడ ఒక అల ఎగిసిపడినదను విషయమును నిరాకరించలేరు. ఇదే విధముగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను

ప్రజలందరు దైవ సందేశహరులని నమ్మకపోవచ్చును కాని గతములో ఏర్పడని మార్పు వారి ద్వారా ప్రపంచములో తప్పక ఏర్పడినదని ప్రపంచము నమ్మకపోవడానికి మరో దారి లేదు. ఇది ప్రతి ఒక్కరు గ్రహించే స్పష్టమైన మార్పు.

**ఆధ్యాత్మిక అల గుప్త ప్రభావము:**

సాధారణ ప్రజలు గ్రహించని ప్రభావము కూడ గలదు. కాని అనుభవము సూచించునదేమనగా అతి చిన్న కర్మ కూడ ప్రపంచములో వ్యాపించును. ఒకే చోట నిలువదు. నడిపించిన యంత్రము ఒక చోట ఆగక ముందుకే వెళ్లును. కదలికలన్ని ఆ పరిసర ప్రాంతములో వ్యాపించును. వాటి ప్రభావములు దూరము వరకు చేరును. అదే విధముగా ఆధ్యాత్మిక ప్రపంచములో ఎగిసిన అలలు కూడ వ్యాపించును. సుదూర ప్రాంతమునకు చేరును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరిసర ప్రాంత ఉదాహరణ చరిత్రలో స్పష్టమైన రీతిలో భద్రముగా యున్నది. దానిని పరిశీలించెదము.

**అన్యారాధన ధోరణి:**

ప్రపంచ జాతులన్ని దాదాపు అన్యారాధనలో మునిగి తేలుచున్న కాలములో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. దాదాపు అను పదమును నేనెందుకు వినియోగించినాననగా వ్యక్తిగతంగా దైవ ఏకత్వమును విశ్వసించేవారు ఆ కాలములో కూడ కొందరుండిరి. కాని వారి ప్రభావము లేకుండెను. సుమారు ప్రతి చోట అన్యారాధనే రాజ్యమేలుచుండెను. ఆ కాలములో బహుదైవములను నమ్ముట ఒక ఆచారముగా మారెను. దీని సాక్ష్యము ఇట్లు లభించును. దైవ ఏకత్వమును విశ్వసించే జాతులలో కూడ ఏదో ఒక రకంగా ఒక్కరి కంటే ఎక్కువ దేవుళ్లను అంగీకరించేవారు. ఇస్రాయీల్ సంతతి పుస్తకములన్నియు ఒక్క దేవుడు తప్ప మరొకరిని నమ్మకూడదని బోధించుచున్నవి. అజీజ్ దేవుని కుమారుడని వారనేవారు. ఆరంభములో స్వచ్ఛమైన దైవ ఏకత్వ పునాదిపై గల జర్తిష్తి మతము కూడ పూర్తిగా అన్యారాధనలో లీనమైన

స్థితిలో యుండెను. ఇటు భారతదేశములో విగ్రహారాధన ఎంత వరకు చేరెననగా ఒక్క దేవున్ని ఆరాధించే బదులు రక రకాల విగ్రహాలను పూజించుచు, ఆరాధించేవారు. క్రైస్తవులు హజ్రత్ ఈసాను దేవుని కుమారునిగా మార్చి వేసిరి. దీనితో తెలియునది ఏమనగా ఆ కాలములో జాతులన్ని అన్యారాధనను నమ్మకపోయినా దైవ ఏకత్వముపై స్థిరముగా లేకుండెను. దైవ ఏకత్వముపై నిలిచినచో అంతమైపోతామని కూడ వారు భయపడేవారు. ఉదాహరణకు ముసుగు (పరద) గురించి సాధారణ ప్రజల ఒక అభిప్రాయము గలదు. అందుకే దీనికి విరుద్ధముగా ఒక ధోరణి కొనసాగుచున్నది. దీనితో ప్రభావితమై ముస్లిములు కూడ ముసుగును పూర్తిగా ఎత్తివేయాలి లేదా ఐరోపా వాసులకు మేము ముసుగు ధరించినట్లు తెలియకుండా కుదించాలని అంటున్నారు. ఇదే విధముగా బహుభార్యత్వమును కూడ ఐరోపా వాసులకు తెలియకుండా దాచిపెట్టాలని ముస్లిములు ప్రయత్నించుచున్నారు. ఇందుకు రక రకాల ఎత్తుగడలు వేయుచున్నారు. కాని అసలు విషయమేమనగా నేడు కొనసాగుచున్న ధోరణికి ధీటుగా మనము నిలిచినచో, దాని వెంట ప్రవహించనిచో మన ధర్మము కొనసాగలేదని భయపడుచున్నారు. ఇదే విధముగా మరిన్ని సమస్యలు గలవు. ఉదాహరణకు నమాజ్. బాహ్య నమాజ్ అవసరమేమిటని దీని గురించి కూడ అంటున్నారు. ఇది పాత కాలపు ప్రజల కొరకు యుండెను. ఇప్పుడు బల్ల లేదా కుర్చీపై కూర్చొని దేవున్ని ప్రశంసించుచు, దేవుని పేరు వచ్చినచో కొంచెం తల వంచితే సరిపోవును. ఇలా ఎందుకు అంటున్నారు? ఎందుకనగా నేడు కొనసాగుచున్న ధోరణి వలన మనము మన అసలు విశ్వాసాలను పాటించినచో అంతమైపోతామని ప్రజలు భావించుచున్నారు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన కాలములో కూడ దైవ ఏకత్వ పరిస్థితి ఇలాగే మారిపోయెను. ఏదో ఒక రకంగా అన్యారాధనను అవలంభించనిదే మనము స్థిర పడలేమని సర్వ మతాలలో ఒక ధోరణి మొదలయ్యెను. ఏ అపవిత్ర స్వభావికుని హృదయములో ఈ ధోరణి

అందరి కంటే మొదట ఏర్పడెను. చరిత్ర నుండి మనకీ విషయము తెలియదు. కాని ఈ మలిన ధోరణి తప్పక పుట్టి ఇబ్లీస్ ధృవీకరణతో వ్యాపించినదను విషయములో అనుమానం లేదు.

**అన్యారాధన ధోరణితో దైవ ఏకత్వ పోటీ:**

ఈ ధోరణితో పోటీ పడుటకు, దీని బదులు దైవ ఏకత్వమును వ్యాపింపజేయుటకు ఆ కాలములో నిలబడిన వ్యక్తి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లమే. వాస్తవానికి ఆ కాలములో ఏకైక దేవున్ని వ్యక్తిగతంగా విశ్వసించేవారు కూడ కొందరుండిరి. కాని ప్రజల ముందు ప్రస్తావించుటకు భయపడేవారు. తమ హృదయ ఆవేదనను కవిత్వములో వెల్లడించేవారు. వారి హృదయములో అన్యారాధనకు వ్యతిరేకంగా ఒక ధోరణి యుండెనని దీని ద్వారా తెలియుచున్నది. కాని దాని స్థితి నదికి పోటీగా ఒక చెట్టు ఆకుతో సమానం. కనుక అది అన్యారాధన నదిని ఎలా నిరోధించగలదు. అన్యారాధన నదిని నిరోధించే శక్తి వారిలో లేకుండెను. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అల్లాహ్ తఆలా ఎటువంటి ధోరణిని పుట్టించెననగా వారు అన్యారాధనను ఎదురించి, దానిని అంతమొందించిరి. మనము పరిశీలించినచో తమ మతములో అన్యారాధనను ప్రవేశించుచున్న లేద కోరుచున్న, లేదా దీనితో ఖాళీ యుండకూడదను తరుణంలో, 35 కోట్ల విగ్రహాలను నమ్మేవారు కూడ మేము దైవ ఏకత్వమును నమ్ముచున్నామని చెప్పసాగిరి. ఏ జాతిలో మూసా అలైహిస్సలాం అవతరించిరో, దైవ ఏకత్వము కొరకు తమ ప్రాణమును సైతం త్యాగం చేయుటకు వారు సిద్ధమైరి, దైవ ఏకత్వము కొరకు తమ జాతిని ముక్కలు ముక్కలు చేయించుటకు సిద్ధమైరి, కాని మూసా అలైహిస్సలాం తరువాత ఆ జాతిలో కూడ అన్యారాధన ప్రవేశించినట్లు మనము చూడవచ్చును.

**రసూలె కరీం (స.అ.స) దైవ ఏకత్వ ధోరణి ప్రభావము:**

కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా దైవ ఏకత్వము ఏర్పడిన పిదప తమ విగ్రహారాధనపై పట్టుబట్టే ప్రజలు కూడ

మా మతములో అన్యారాధన తరువాత ప్రవేశించినదని అంటున్నారు. సరే గతములో అన్యారాధన లేకుండెనని మేము నమ్ముతాము. కాని అన్యారాధనకు విరుద్ధముగా అభిప్రాయము మీలో ఎప్పుడు ఏర్పడినదో చెప్పుమని మేము అడుగుతాము. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన అనంతరమే ఏర్పడినది. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అన్యారాధనకు విరుద్ధముగా ఏర్పడిన అల ఎంత ప్రభావము చూపెనో ప్రపంచానికి కనిపించదు. కాని చెప్పినప్పుడు ప్రతి వివేకి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత అన్యారాధనకు విరుద్ధముగా వెలువడిన అలయే వ్యాపించుచున్నదని ఒప్పుకొనును. బాహ్యరూపంలో కనిపించని ఇదొక ఉదాహరణ నేనిచ్చినాను. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి తెచ్చిన ఒక ధోరణి ప్రపంచమంతటా వ్యాపించినదని ప్రజలందరు నమ్ముతారు. ఇప్పుడు మా జాతిలో అన్యారాధన లేదని ప్రతి జాతి నమ్ముచున్నది. మసీహ్ దేవుడగుట క్రైస్తవ మత సత్య నిదర్శమని, ఇతర మతములపై దీనికి గల ఆధిక్యత ఇదేనని ఒకప్పుడు నమ్మేవారు. గడిచిన కాలములో క్రైస్తవులు – ముస్లిముల మధ్య జరిగిన చర్చలతో ఇది స్పష్టమగును. కాని నేడు మా మతములోనే దైవ ఏకత్వము యున్నందున ఇదే సత్యధర్మమని క్రైస్తవులందురు. ఒకప్పుడు ఇందులో పూర్తిగా అన్యారాధన యున్నందున ఇది సత్యమైన ధర్మమని వాదించేవారు నేడు ఇందులో స్వచ్ఛమైన దైవ ఏకత్వము యున్నందున ఇది సత్యమైనదని వాదించుచున్నారు. ఇదెందుకు? ఎందుకనగా  రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అన్యారాధనకు విరుద్ధముగా వెలువడిన అల నేడు అందరిలో ప్రవేశించినది. చాప క్రింద నీరులా అన్యారాధనను విచ్ఛిన్నం చేయుచున్నది. ఈ అల గోప్యముగా యున్నది. ప్రతి ఒక్కరికి కనిపించదు. కాని గమనించు, గ్రహించువారికి ఇది స్పష్టముగా కనిపించును.

**మానవుని హృదయములో కలుగు ఏ ధోరణి వృథా కాదు:**

మానవుని ఏ కదలిక వృధా కాదని దీనితో తెలియును. అటు అన్యారాధన అల ఎంత వేగముగా వ్యాపించుచుండెననగా ప్రతి వ్యక్తి దాని వైపు ఆకర్షితుడగుచుండెను. కాని దానికి విరుద్ధముగా ఆధ్యాత్మిక అల వెలువడినప్పుడు దాని వైపు కూడ ప్రపంచము ఆకర్షితమయ్యెను. ఈ రెండింటిలో గల తేడా ఏమిటి ? అన్యారాధన గురించి వెలువడిన అల ఎక్కడి నుండి పుట్టినదో ఎవరికి తెలియదు. కాని దానికి విరుద్ధముగా ఏర్పడిన అల ఎంత స్పష్టముగా, వివరంగా యున్నదనగా అది రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఏర్పడినదని అందరికి తెలుసు.

**ఒకరి హృదయము నుండి వెలువడు ధోరణి మరొకరి హృదయమును ఎలా ప్రభావితము చేయును:**

ఒకరి హృదయము నుండి వెలువడిన అల మరొకరి హృదయమును ఎలా ప్రభావితము చేయునను విషయము ఆధ్యాత్మికత తెలియని వారికి అర్థమగుట కొంత మేరకు కష్టమే. కాని ఇందుకు కొన్ని ఉదాహరణలు గలవు. హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) ఇట్లనేవారు. ఒక సిక్కు లాహోర్‌లోని ఒక కళాశాలలో చదువుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై అతనికి దృఢమైన అభిమానముండెను. నేను కళాశాలకు వెళ్లి కూర్చొనగానే నా హృదయములో నాస్తిక ఆలోచనలు కలుగుచున్నాయి. వీటి నుండి సురక్షితముగా యుండుటకు ఏదైనా ఉపాయము చెప్పగలరని హజ్రత్ మిర్జా గారికి తెలపాలని అతడు సమాచారము పంపెను. కళాశాలలో కూర్చుంటున్న స్థలమును మార్చి వేయుమని హజ్రత్ గారు సూచనలిచ్చి పంపిరి. అనంతరం అతడు స్థలం మార్చగానే ఇటువంటి ఆలోచనలు పుట్టడం ముగియసాగెను. అసలు విషయమేమనగా అతని చుట్టు నాస్తికమును విశ్వసించే యువకులు కూర్చునేవారు. వారి ఆలోచనల ధోరణి వెలువడి అతని వరకు చేరి అతనిని ప్రభావితము చేయుచుండెను. అతనిలో విజ్ఞానము, కాంతి లేకుండెను. అందుకే అతని హృదయము నాస్తిక ప్రభావముతో

లోనగుచుండెను. కాని అతడు స్థలము మార్చుకోగానే సురక్షితమయ్యెను. ఇటులనే చాలా సార్లు అనుభవమైనదేమనగా ఈ విషయము జరగాలని ఒక వ్యక్తి హృదయములో ఆలోచన కలుగును. అతడు ఆ విషయమును వ్యక్తపరచక ముందే మరొక వ్యక్తి ఆ విషయమును వెల్లడించును. ఎందుకనగా ఒకరి ప్రభావము మరొకరిపై పడును. ఒక సారి నేను ఇషా నమాజ్ చదివించుచుంటిని. హ॥జ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) అశ్వముపై నుండి పడి అనారోగ్యమునకు గురైన సమయమది. ఇంకా పూర్తిగా కోలుకోలేదు. నమాజ్ చదివించుచుండగా సాష్టాంగములోకి వెళ్లగా రేపు జుమాలో يٰرَبِّ اِنَّ قَوْمِی اتَّخَذُوْا هٰذَا الْقُرْاٰنَ مَهْجُوْرًا (అల్ ఫుర్ఖాన్:31) పై ప్రసంగించాలనే ఆలోచన నాకు కలిగినది.

అప్పుడు ఇటువంటి ఆలోచన ఏమియును లేకుండెను. ఈ సూక్తి చదివిన లేదా వినిన సంఘటన కూడ జరగలేదు. కాని ఎంత గట్టిగా ఈ ఆలోచన కలిగెననగా ఇది దేవుని వైపున ఒక ప్రేరణ అని నేను భావించితిని. ఇది ఎంత గట్టిగా ఏర్పడినదనగా అతి కష్టముతో దానిని నేను నిగ్రహించుకుని నమాజ్ ముగించితిని. అనంతరం నేను నిద్రకు ఉపక్రమించగా అప్పుడు కూడ ఇదే ఆలోచన కలుగుచుండెను. నిద్ర లేచినప్పుడు, తరువాత కూడ ఇదే ఆలోచన యుండెను.

తుదకు నేను వజూ చేసుకొని నమాజ్‌కు బయలుదేరి, మెట్ల క్రిందికి దిగగానే హ॥జ్రత్ ఖలీఫా అవ్వల్ రజియల్లాహు అన్‌హు కలిసి ఇట్లనిరి. ఈనాడు నేను మిమ్ములను చాలా వెతికించినాను. మీరెక్కడికి పోయి యుంటిరి. నేను ఇంట్లోనే యుంటిని. అన్వేషించు వ్యక్తితో ఏ తప్పిదము జరిగినదో లేదా ఏమైనదో తెలియదు, నేను ఇంటి నుండి బయటికి వెళ్లనే వెళ్లలేదని నేను తెలిపితిని. వారిట్లనిరి. కారణమేమిటో నాకు తెలియదు. ఉదయం నుండి నా హృదయంలో ఒక ప్రేరణ చాలా గట్టిగా జరుగుచున్నది. ప్రజలు ఖుర్ఆన్ చదవాలనే అంశంపైన మీరు నేడు ప్రసంగము చేయగలరు. మాట్లాడుకుంటూ మేము పెద్ద మస్జిద్ సమీపములో యున్న హిందువుల గృహము వద్దకు చేరుకోగానే ప్రసంగము

చేయుటకు ఒక సూక్తిని ఎన్నుకొనుమనిరి. తరువాత స్వయముగా يٰرَبِّ اِنَّ قَوْمِي اتَّخَذُوْا هٰذَا الْقُرْاٰنَ مَهْجُوْرًا (అల్ ఫుర్ఖాన్ :31) ఈ సూక్తి బాగుండునని అనిరి. రాత్రి నుండి నా హృదయములో ఇదే సూక్తి పట్ల ఆలోచన కలుగుచుండెను. దీని గూర్చి ప్రసంగించు ప్రేరణ గట్టిగా కలుగుచుండెనని నేను తెలిపితిని. బహుశా నీ ప్రేరణ ప్రభావమే నాపై పడినది కావచ్చునని వారనిరి. సారాంశమేమనగా ఇటువంటి అలలు యుంటాయి. ప్రతి హృదయములో ఇవి ఏర్పడును. ఎంత బలముగా, శక్తివంతమై యుండునో అంతే అధికముగా వ్యాపించును. వాటిలో భేదమేముండుననగా కొన్ని ఎంత బలహీనముగా యుండుననగా ప్రతి హృదయము వాటిని గ్రహించలేవు. ఉదా॥ గాలిలో అలలు యుంటాయి కాని వాటిని ఏ నేత్రము గ్రహించ లేదు. ఒక ప్రత్యేక ఉపకరణము మాత్రమే గ్రహించగలదు. అతి సూక్ష్మాతి సూక్ష్మ అణువులుండును. కాని ఏ నేత్రము వాటిని చూడలేదు. సూక్ష్మదర్శిని మాత్రమే వాటిని చూపించగలదు. హృదయములో ఏర్పడే అలల పరిస్థితి ఇదే విధముగా యుండును. కొన్ని ఎంత స్పష్టముగా, శక్తివంతముగా యుండుననగా అందరు గ్రహించెదరు. మానవునితో సంభవించిన ప్రతి కార్యము, మానవునికి కలిగిన ప్రతి ఆలోచన మిగిలియుండును. మిగిలియుండటయే కాక మానవులందరి మెదడునకు చేరును. కాని అది బలహీనమైనచో గ్రహించలేరు, గట్టిదైనచో అందరు గ్రహింతురు.

**ఏ వ్యక్తి తనను తాను బాధ్యతారహితునిగా భావించకూడదు:**

మనము మనలను ఏ విధముగా బాధ్యతారహితులుగా భావింతుమో అంత బాధ్యతారహితులము కాదను ఒక ఫలితము దీనితో మన కొరకు వెలువడెను. అందుకే వారు దీనిని నిర్లక్ష్యముతో నోటి నుండి పలుకుతారు. కాని నేను ప్రవేశపెట్టిన సాక్ష్యములు, ఉదాహరణలను బట్టి మానవుని ఏ కదలిక, ఏ కార్యము నిష్ఫలితము కాదని దీనితో తెలియును. అతని వరకే అది పరిమితముండక దూర దూరము వరకు చేరును. అది శక్తివంతమైనప్పుడు ప్రజలు గ్రహింతురు. బలహీనమైనప్పుడు ప్రజలు

తక్కువ గ్రహింతురు. కాని తప్పక యుండును, కొంతైనా ప్రభావము తప్పక పడవేయును.

**ఖుర్ఆన్ నుండి గుప్త అలల నిరూపన:**

అందుకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను.

قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ۙ﴿٢﴾ مَلِكِ النَّاسِ ۙ﴿٣﴾ اِلٰهِ النَّاسِ ۙ﴿٤﴾ مِنْ شَرِّ الْوَسْوَاسِ ۙ الْخَنَّاسِ ۙ﴿٥﴾ الَّذِىْ يُوَسْوِسُ فِىْ صُدُوْرِ النَّاسِ ۙ﴿٦﴾ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ﴿٧﴾

(అన్నాస్: 2-7) ఇందులో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. మానవుని హృదయములో ఏర్పడు గుప్త అలలు కూడ ఇతరులను ప్రభావితము చేయును. ఎందుకనగా అతడిట్లు ఆదేశించెను. చెప్పుము. అనుమానములు పుట్టించు వాని దౌష్టముల నుండి శరణము యాచింతుము. అనగా తాము వెనుక యున్నను వారి దుష్ట ఆలోచనలు వెలువడి ఇతరుల హృదయములో పడును. వాతావరణములో వారు మాత్రము కనిపించకున్నను వారి దౌష్ట్యము హృదయములో పడునని ఇందులో చెప్పబడెను. అదెలా ? ఇదే విధముగా వారి హృదయములో పుట్టే అల కొనసాగును. ఇలా వారి దుష్ట ఆలోచనలు ఇతరుల వరకు చేరును. మరో విషయముతో కూడ ఇది ధృవీకరించబడెను. సాధారణముగా ఒక నూతన ఆలోచన వ్యాపించినప్పుడు వివిధ నగరములలో ఆయా ఆలోచన గల ప్రజలు నిలబడుదురు. ఇదే విధముగా పరిశోధనల గురించి కూడ ఇట్లు చూడబడెను. ఉదా॥ డార్విన్ సూత్రము గలదు. దీని గురించి ముగ్గురు వ్యక్తులు దావాదారులున్నారు. ఒకరు ఆంగ్లేయులు, రెండవ వ్యక్తి జర్మన్ మూడవ వ్యక్తి ఫ్రాన్సీసీ. పరిశోధకుల వాక్యముల ప్రకారము ఏక కాలంలో ఈ ముగ్గురికి ఈ ఆలోచన కలిగెను. వీరు ముగ్గురు ఒకే కాలములో జరిగినట్లు రుజువైనది. విషయమేమనగా ఆలోచనలు పరస్పరము హృదయములలో ఏర్పడును.

## సత్యవంతుల సాంగత్యములో కూర్చొను ఆదేశము:

అందుకే సత్సాంగత్య ఆదేశము గలదు. ఇందులో గల వివేకమేమనగా దైవ సత్పురుషుల మాట లిఖిత పూర్వకముగా లేదా ఇతరుల నోట కూడ తెలియును. మరల كُوْنُوْا مَعَ الصّٰدِقِيْنَ (అత్తౌబహ్: 119) లో సత్యవంతుల సాంగత్యములో యుండు సూచన ఎందుకు ఇవ్వ నైనది. ఇంకా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద యుండి బోధన పొందు లేదా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాంగత్యములో యుండు గట్టి ఆదేశము అర్థమేమిటి. యదార్థమేమనగా హృదయము నుండి వెలువడిన తరంగపు ఆ ప్రభావము చూపినంతగా కేవలము మాటలు ప్రభావము చూపలేవు. ప్రతి హృదయము దానిని దూరము నుండి గ్రహించు విధముగా యుండదు. సమీపములో యున్నందున తరంగపు దృఢత్వము పెరుగును. త్వరగా ప్రభావము చూపును. అందుకే సామీప్యమును ఆదేశించనైనది. ఇదే కారణము వలన నీ కాలపు ప్రజలు ఉత్తములు, వారి తరువాత వచ్చువారు వారి కంటే తక్కువ స్థాయి కలిగియుందురు. వారి తరువాత వచ్చువారు వారి కంటే తక్కువ స్థాయి కలిగియుందురని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు తెలుపబడెను. ఇదే విషయమును రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. (బుఖారి కితాబుల్ మనాఖిబ్ బాబ్ ఫజాయిల్ అస్హాబున్నబియ్యి) వీరందరి సంస్కరణ పవిత్ర ఖుర్ఆన్, హదీసుల ద్వారా జరిగినది. ఇటులనే వారు పవిత్రులు, పరిశుద్ధులైరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలపు ప్రజలు ఉత్తమ స్థాయి కలిగియుందురు, వారి తరువాతి వారు వారి కంటే, వారి తరువాతి వారు వారి కంటే తక్కువ అని ఎందుకు తెలుపబడెను ప్రశ్న ఉత్పన్నమగును. దీని కారణమేమనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ద్వారా వెలువడిన అల ప్రభావము మొదటి కాలపు ప్రభావము ప్రజలపై పడెను. కాలము దూరమైనందున తరువాతి వారిపై తక్కువగుచూ పోయెను. నీళ్లలో రాయి విసిరినప్పుడు

సమీప అలలు చాలా పెద్దగా, స్పష్టముగా యుండును. అలలు వ్యాపించిన కొద్ది మందగించుచూ పోవును. అనంతరం పూర్తిగా నిలిచిపోవును. కాని ఎంత బలహీనమై మందగించుననగా ప్రతి హృదయము వాటిని గ్రహించలేదు. గ్రహించినవారు కూడ పూర్తిగా గ్రహించలేరు. అందుకే ఆధ్యాత్మిక అల పుట్టించగల ఉనికితో ప్రాంత సామీప్యము లేదా కాల సామీప్యము పొందిన వారు ఆ అలతో ప్రయోజనము పొందుతారు. తరువాత వచ్చే వారి కంటే చాలా ముందంజలో యుందురు.

**సామీప్య ప్రభావము:**

ప్రాంత, కాల సామీప్య ప్రభావ సాధారణ, బాహ్య సాక్ష్యము ఎలా లభించుననగా ఒకరిని ఒక పని చేయుటకు ఉత్తరము వ్రాయాలని కోరినచో అతడు నిరాకరించినట్లు మీరు అనేక సార్లు అనుభవము చేసియుందురు. కాని అతని వద్దకు స్వయముగా వెళ్లి చెప్పినచో పని చేయును. చెప్పే ప్రతి వ్యక్తికి ఈ కారణము తెలియదు. ముఖము చూచి చేయబడినదని అందురు. కాని వాస్తవానికి అది సామీప్యము వలన అధికముగా పడిన అల ప్రభావమైయుండును. ఇలా ఒకరికి ఏమైనా చెప్పినచో అతడు నమ్ముతాడు. ఒక ఉపన్యాసమును ఒక చోట ఉపన్యాసకుని నోట వినిన తరువాత ముద్రించబడి చదివినచో విన్నప్పుడు పడినంత ప్రభావము చూపదు. అప్పుడు చాలా ఆనందము, సంతోషము కలుగును. కాని ముద్రించిన దానిని చదవడంలో అంత ఆనందము కలుగదు. వ్రాసేవారు అంత మంచిగా వ్రాయలేదని అందురు. వ్రాసేవారు పదములను మాత్రమే వ్రాయుదురు. ఉపన్యాసము చేయుచున్న వ్యక్తి నుండి వెలువడిన అలలను భద్రపరచలేము. అందుకే సామీప్యము వలన వినేవారి వద్దకు చేరుచున్న అలలతో కూడిన పదములు ప్రభావము చేసినంతగా ఖాళీ పదములు ప్రభావము చేయలేవు. అందుకే ఉపన్యాసము వినడంతో ఎక్కువ ప్రభావమగును. చదివేటప్పుడు ఒకటి దూరము వలన, మరొకటి కేవలం పదములైనందున అంత ఆనందము కలుగదు, అంత ప్రభావము కూడ పడదు.

**సంస్కర్తల అవతరణకు కారణము:**

ఇదే కారణము వలన ఇస్లాంలో సదా సంస్కర్తలు అవతరించినారు. ఎందుకనగా అల్లాహ్ తఆలా పవిత్రము చేసిన ఒక వ్యక్తి నోటితో వెలువడిన పదములు ప్రభావితము చేసినంతగా పవిత్ర ఖుర్ఆన్ పదములు మాత్రమే చేయలేవు. ఒక వ్యక్తి ద్వారా వెలువడిన అల తప్పక ప్రభావము చూపును. ఎన్నడు వృధా కాదు. గట్టిగా యున్న అల ఎక్కువ ప్రభావము చేయును, బలహీనమైన అల తక్కువ ప్రభావితము చేయునను విషయము వేరే. సమీప వస్తువులపై ఎక్కువ ప్రభావము పడును, దూరపు వస్తువులపై తక్కువ. కాని ప్రభావము తప్పక పడును. స్పష్టమైన ఫలితము వెలువడును. నేను చెప్పుచున్న విషయపు ప్రభావము పడదని ఎవరు కూడ బాధ్యతారహితముగా భావించకూడదు.

**ఘోర తప్పిదమునకు పాల్పడే వ్యక్తి:**

ఒక వ్యక్తి తన నోటితో కుట్ర, పీడనపు మాట మాట్లాడిన తరువాత నాదేమున్నది, నేనొక అధికార రహిత వ్యక్తిని, నా మాట ప్రభావము పడదని అనును. అతడు ఘోర తప్పిదమునకు పాల్పడును. అతని మాటకు బాహ్య ప్రభావము కాకున్నను అతని నుండి వెలువడిన అల బలహీన వ్యక్తులను తప్పక చెడగొట్టును. ఇటువంటి వ్యక్తి అతని సమీపములో యున్నను లేక దూరమున్నను వారిపై తప్పక ప్రభావము పడును.

**విశ్వాసి జాగ్రత్త పడవలెను:**

కనుక విశ్వాసి తన ప్రతి కార్యము, పని, ప్రతి మాట మాట్లాడేటప్పుడు ఎంతో జాగ్రత్త పడవలెను. ఎలాంటి పీడనము సృష్టించే విషయము మాట్లాడకూడదు. ఇలా చేయని వ్యక్తి తన హస్తము, తన కాలు, తన నాలుక, తన ఆలోచనతో విషమును వెదజల్లును. అనేకులను నాశనం చేయును. అతడు ఇస్లాంలో ఆటంకము సృష్టించును. ఇస్లాం ప్రచారము చేయుచున్నవారికి పోటీగా నిలబడును. ఎందుకనగా ఒక వైపు ఇస్లాం ప్రచారము చేయు వ్యక్తుల హృదయములలో ఇస్లాంను వ్యాపింపజేయు ఆలోచన కలుగును. మరో వైపు కుట్ర, పీడనము,

మోసము, అశాంతి కలిగించు ఆలోచనలు కూడ పుట్టును. కనుక ప్రతి వ్యక్తి తన ఆలోచనలు, కర్మలను ఎంతో జాగ్రత్త పరిధిలో యుంచవలెను. అతి చిన్న పీడనము కలిగించే అవకాశమున్న మాటగాని, పని గాని చేయకూడదు. ప్రతి దుష్ట ఆలోచనను ఎదురించుచు పుణ్య ఆలోచనలు, సత్సంకల్పములను తమ హృదయములో పుట్టించుకోవలెను. ఇటువంటి వ్యక్తి తన గృహములో కూర్చున్నను దూర దూరము వరకు ఇస్లాం ప్రచారమునకు కారకుడగును. ఎందుకనగా అతని హృదయము నుండి వెలువడు ఆలోచన దూర దూరమునకు వ్యాపించి ప్రజలను ప్రభావితం చేయును.

**ఉద్ధేశము, కర్మలో వ్యత్యాసము:**

ఇందుకే హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి. نِيَّةُ الْمُؤْمِنِ خَيْرٌ مِّنْ عَمَلِهٖ (మజ్మఅ బహారుల్ అన్వార్ సంపుటి 3 పుట 407) అనగా విశ్వాసి ఉద్దేశము అతని కర్మ కంటే గొప్పది. కొందరు దీనిని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌గా పరిగణించిరి. కాని ఇది హదీస్ కాదు. హజ్రత్ ఉమర్ (రజి) వాక్యము. బాహ్య దృష్టితో తిలకించు వ్యక్తి కర్మ కంటే ఉద్ధేశము మంచిది లేదా ఉద్ధేశించుట ఆచరించుట కంటే గొప్పది ఎలా అగునని అనును. అసలు విషయము ఏమనగా హృదయమును సంస్కరించుకొన్న వ్యక్తి సత్కర్మలు తప్పక చేయును. ఎందుకనగా అతని హృదయ ప్రభావము దూర దూరము వరకు చేరును. తద్వారా ప్రజలలో ఒక ఆకర్షణ కలిగి ఇస్లాం వైపు ఆకర్షించబడుదురు. ఇందుకే ఉద్ధేశపు స్థాయి, కర్మ కంటే గొప్పదని చెప్పబడెను. ఎందుకనగా కర్మ కేవలం చూపరులను ప్రభావితం చేయును. కాని వారు పరిమితంగా యుందురు. కాని హృదయ ప్రభావము దూరము దూరము వరకు చేరును. ఉద్ధేశములు, సంకల్పములు, మాటల ప్రభావము చాలా విశాలమైనందున వాటి గురించి విశ్వాసి ఎంతో జాగ్రత్తగా యుండవలెను. కాని సాధారణంగా కనిపించునదేమనగా ఒకరి హృదయములో కలిగిన ఆలోచన ఎంత అశాంతి రేపగలిగినదైనను

వ్యాపింపజేయడం మొదలు పెట్టెదరు. ఇతరులను కూడ ఇందులో చేర్చుతారు. ఇది విశ్వాసికి తగదు.

**విశ్వాసి స్థాయి:**

అన్ని రకాల తమ ఆలోచనలు, ఉద్ధేశములను పూర్తిగా అదుపులో వుంచుకున్న వ్యక్తియే విశ్వాసి. తమ హృదయములో మంచి, పుణ్య ఆలోచనలకు చోటు కల్పించును. దుష్టత్వమును నివారించును. ఇదేదో కష్టమైన విషయము కాదు. అల్లాహ్ తఆలా వైపు మానవుడు మోకరిల్లినప్పుడు హృదయము తానంతట తానే అదుపులోకి వచ్చును. అనంతరం పుణ్య ఆలోచనలు ఏర్పడడం మొదలగును.

**హృదయముల సంస్కరణ అన్నిటికంటే ముఖ్యము:**

అన్నిటికంటే ముందు తమ ఆలోచనలు, ఉద్ధేశములను సంస్కరించుకొనుట మన జమాఅత్ సభ్యులకు అతి ముఖ్యమైనది. అనేకులు ఈ విషయమును పట్టించుకోరు. వాస్తవానికి మానవుడు తన హృయదమును అదుపులో వుంచుకొనుటయే అన్నిటి కంటే ముఖ్యమైన విషయము. హృదయముపై పట్టు, అదుపు కలిగిన వ్యక్తికి సర్వము లభించినట్లే. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు గురించి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అబూబకర్ ప్రార్థన, ఉపవాసము, హజ్ వలన ప్రాముఖ్యత కలిగి లేదు, అతని హృదయములో యున్న దాని వలన ప్రాముఖ్యత కలిగియున్నాడు. (నుజ్హతుల్ మజాలిస్, రచయిత షేఖ్ అబ్దుర్రహ్మాన్ అస్సఫూరి సంపుటి 2 పుట 153, ముద్రణ ఈజిప్ట్) యదార్థముగా హృదయములో గల విషయము బాహ్య కర్మలపై ఎంతో ప్రాధాన్యత కలిగియుండును. చాలా మంది ప్రార్థనలు చేస్తారు, రోజాలు (ఉపవాసములు) యుంటారు, దానము (జకాత్) చెల్లిస్తారు. హజ్ చేస్తారు. కాని వారికి ఏమియును లభించదు. ఇందుకు కారణం వారు సదుద్ధేశము, సదాలోచన కలిగియుండక పోవడమే. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఒక వ్యక్తి జీవితాంతం స్వర్గవాసుల పనులు చేయుచుండును. కాని అతని హృదయములో గల ఏదో ఒక విషయము

వలన అతడు మరణించే సమయమున మోసపోయి నరకములో పడిపోవును. ఇదే విధముగా ఒక వ్యక్తి జీవితాంతం బాహ్య రూపంలో నరకవాసుల వలె పనులు చేయుచుండును. అతడు నరకమునకు చేరువగును. కాని అతని హృదయములో గల ఏదో ఒక విషయము వలన అల్లాహ్ తఆలా నరకములో పడకుండా అతన్ని రక్షించి స్వర్గములో ప్రవేశింపజేయును. (తిర్మిజి అబ్వాబుల్ ఖద్ర్ బాబ్ మా జాఅ ఇన్నమల్ ఆమాల బిల్ఖవాతీమి) సఫలములకు బాహ్య కర్మలు మాత్రమే సరిపోవని దీనితో స్పష్టమగుచున్నది. మానవుడు బాహ్య కర్మలు ఎన్ని చేసినను అతని హృదయములో విశ్వాస కాంతి, వినయము లేనిచో చిన్న చిన్న విషయముల వలన అతను మోసపోయి అథమ స్థానానికి దిగజారి పోవును. అతని కర్మలు చాలా పరిమితమై, ప్రాథమిక స్థాయి కలిగియున్నందున వాటి ఫలితము చాలా తక్కువ వెలువడును. దీనికెదురుగా ఆధ్యాత్మిక అలలు ఎంతో లోతుగా, గట్టిగా యుండును. అవి హృదయము నుండి వెలువడినందున హృదయమును సంస్కరించుట చాలా అవసరము, ముఖ్యము. బాహ్య రూపంలో ఇస్లాం ఆదేశములను పాటించు వ్యక్తి హృదయములో ఇస్లాం వ్యాప్తికి అడ్డంకిగా యున్న ఏదో ఒక అల ఏర్పడును. తద్వారా అతడు ఇస్లాంను వ్యతిరేకించును. అందుకే రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మానవుడు జాగ్రత్తగా యుండవలెను. అతని హృదయములో ఒక భాగము గలదు. అది చెడిపోయినచో శరీరమంతా చెడిపోవును. అది మంచిగున్నచో శరీరమంతా మంచిగుండును. అదే హృదయము. (ఇబ్నె మాజా కితాబుల్ ఫితన్ బాబ్ అల్వుఖూఫ్ ఇన్దష్షుబ్హాత్) ఒకరి హృదయములో చెడు ఆలోచన వచ్చినప్పుడు అతని శరీరమంతా చెడిపోవును. సత్యాలోచన వచ్చినప్పుడు అతని శరీరము మొత్తం మంచిగగును. అందుకే హృదయమును ప్రకాశింపజేయుట, అందులో పవిత్రతను సృష్టించుట చాలా అవసరము. నేను చెప్పినట్లు పవిత్ర హృదయము కలిగియున్న వ్యక్తి గృహములో కూర్చొనే యుండి సుదూర ప్రాంతముల వరకు

ప్రచారము చేయవచ్చును. అతడు జాపాన్‌లో ప్రచారము చేయును, అతడు చైనాలో ప్రచారము చేయును. అతడు ఐరోపాలో ప్రచారము చేయును. అతడు అమెరికాలో కూడ ప్రచారము చేయును. ఈ రకంగా అతడు ప్రపంచమంతటా ప్రచారము చేయుచుండును.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ద్వారా వెలువడిన తరంగము:**

గమనించవలసిన విషయమేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రచారము చేయడానికి ప్రపంచమంతటా ప్రయాణించలేదు. కాని వారు వెల్లడించిన తరంగము ప్రతి చోట వ్యాపించుచున్నది. అన్ని జాతులలో ధర్మము గురించి చర్చ జరుగచున్నది. ఇప్పుడు ప్రజలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను సత్యవంతులుగా నమ్మకపోయినను, వారిని స్వీకరించకపోయినను స్పృహ తప్పి పోయిన ఒక వ్యక్తి కనులు తెరిచినప్పుడు అన్నిటి కంటే ముందు అతని చెయ్యి అతనికి అతి దగ్గరలో యున్న దానిపైనే పడినట్లు ఈ ప్రజల నిర్లక్ష్య కనులు తెరుచుకుంటున్నాయి. వాస్తవానికి వారికి దగ్గరలో యున్న వస్తువులపైనే వారి దృష్టి పడుచున్నది. కాని ఎక్కువ కనులు తెరిచినప్పుడు అసలు విషయము వైపు కూడ వారికి దృష్టి కలుగును. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెలువడించిన తరంగము ప్రపంచమంతటా వ్యాపించుచున్నదని దీనితో తెలియుచున్నది.

కనుక హృదయ తరంగము ప్రపంచమంతటా వ్యాపించునను విషయములో సందేహము లేదు. ఒక ప్రవక్త కేంద్రము అయినందున ఒకే చోట నిలబడి తరంగమును నడిపించును. ఈ విధముగా అతని తరంగ ప్రభావము అతను వివిధ ప్రాతములలో తిరిగినను పడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభములో అనేక ప్రాంతములకు వెళ్లినారు. కాని తరువాత ఒకే చోట స్థిరపడినారు. ఇదే విధముగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభ దశలో ప్రచారము కొరకు వివిధ ప్రాంతములకు వెళ్లేవారు. కాని తరువాత యుద్ధముల కొరకు వారికి పోవలసి వచ్చినది. కాని ప్రచారము కొరకు

వెళ్లలేదు. ఇదే విధముగా హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాశ్మీర్ వరకు వెళ్లినారు. కాని అనంతరం స్థిరపడిపోయినారు. ప్రవక్తలు ప్రారంభ కాలములో విహరించుచుంటారు. కాని తదనంతరం ఒకే చోట స్థిరపడిపోతారు. అదే చోట ఆసీనులై దూర దూర ప్రాంతములపై తమ ప్రభావము వేస్తారు. హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట కూర్చొని ప్రతి చోట ఎలా తమ ప్రభావము వేసినారో చూడవచ్చును. నేడు ఆ ప్రభావము ప్రతి చోట కనిపించదు, కాని వారి ప్రభావము చేరని ప్రాంతము లేదని నేడు కాలము చెప్పును, చెప్పుచున్నది కూడ. కనుక హృయదముల సంస్కరణ అతి ముఖ్యము. దీనిని సవరించుకొనని వ్యక్తి నిర్లక్ష్యములో నిద్రించుచున్నాడు. అతడు ఇస్లాం మిత్రుడు కాదు, శత్రువు. ఎందుకనగా అతని హృదయము ఎటువంటి దుర్వాసన వెదజల్లు చున్నదనగా అతని ప్రభావము ఇతరులపై పడుచున్నది. తద్వారా వారు ఇస్లాం నుండి దూరమగుచున్నారు.

**హృదయముల సంస్కరణ వలన ఇస్లాం ప్రచారము సులభమగును:**

కనుక నేను మీకు చేయుచున్న ఉపదేశమేమనగా తమ హృదయములను సంస్కరించుకొనుము. తద్వారా మీ వలన ఇస్లాం ప్రచారములో సౌలభ్యములు ఏర్పడును. మన జమాఅత్ ప్రజలు పూర్తిగా హృదయమును సంస్కరించుకొననిచో వారు స్వయముగా గొప్ప విశ్వాస స్థాయికి చేరుకోకపోవడమే కాక ఇతరుల విశ్వాసములో కూడ అవరోధముగా మారుదురు. నేడు చందా ఇవ్వడమే హృదయ సంస్కరణ అని కొందరు భావించడం మొదలు పెట్టినారు. వారు తమ శక్తిమేరకు చందా చెల్లిస్తారు. వసియ్యత్ చేస్తారు. ఇంకా అనేక రకాల త్యాగములు చేస్తారు. కాని కొన్ని సార్లు చిన్న విషయము వలన వారు మోసానికి గురగుచున్నారు. తద్వారా వారి బాహ్యా కర్మలు మంచిగానే యున్నను వారి హృదయములో విశ్వాసము గట్టిగా నాటబడలేదని, వారికి హృదయ పవిత్రత పూర్తిగా లభించలేదని తెలియుచున్నది. మలినముపై చక్కెర పడి యున్నట్లే వారి పిరిస్థితి యుండెను. కొంచెం తట్టు తగలగానే

దుర్వాసన వచ్చును. చిన్న చిన్న విషయములే మోసమునకు కారణమైన ఇటువంటి అనేక సామెతలు లభించును. వారి వలన ఎంత మోసము ఏర్పడునో ఇటువంటి వ్యక్తులు లెక్క చేయనే లేదు. ఒక వ్యక్తి వెనుకా ముందు అగుచున్నట్లు నాకు తెలియగా నేను అతని వద్దకు కొందరి వ్యక్తులను పంపించినాను. వారితో అతడిట్లనెను. నాకు డబ్బులు అవసరముండగా మియాఁ గారివ్వలేదు. లాహోరి వారిచ్చినారు. ఇప్పుడు నేనేమి చేయగలను. వారి నుండి ఎలా దూరము కాగలను. అతనికి ఆ సమయమున మనము సహాయము చేయనందున మన తప్పిదమని మనము అంగీకరించినను (వాస్తవానికి అతనికి ఈ కుట్ర తన ఇంటి నుండే ఎదురైనది) హజ్రత్ మిర్జా గారు ప్రవక్త కాదని దీని ద్వారా ఎలా తెలియునని నేను అడుగుచున్నాను. అతనికి తోచిన విధముగా అతడు నన్ను దూషించగలడు. కాని దీని వలన అహ్మదియేతరులు ముస్లిములని ఎలా తెలిసినది. నేను డబ్బులు ఇచ్చినా ఇవ్వకపోయినా, నా కొరకు ఏమైనా చేసినా చేయకపోయినా మసీహ్ మౌవూద్ ప్రవక్త ృత్వముపై ఎటువంటి ప్రభావము పడును ? కాని ఈ విషయముతోనే మోసపోయి అతడు అథమ స్థాయికి దిగజారిపోయెను. ఈ విషయము వలన అతని విశ్వాసములు చెడిపోవడం ద్వారా తెలియునదేమనగా అతనిపై ఒక ముసుగు పడియుండెను, తట్టు తగిలి అది చినిగిపోగానే లోపలి నుండి మలిన, అపవిత్ర మనసు దుర్వాసన రావడం మొదలైనది. మోసపోవడానికి కారణం ఇటువంటి వ్యక్తుల హృదయములు పరిశుభ్రముగా లేకపోవడమనే తెలిసినది.

**హృదయ పరిశుభ్రత ఫలితము:**

హృదయము శుభ్రమైనచో అతని విశ్వాసములపై ఎటువంటి నమ్మకము, స్థిరత్వము ఏర్పడుననగా ఏ వస్తువు అతన్ని పడవేయలేదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని ఒక వ్యక్తికి సంపూర్ణ విశ్వాసము య్యున్నచో ఈ విషయము అతని హృదయములో పూర్తి నమ్మకముతో ప్రవేశించినచో ప్రపంచమంతా కలిసి అతన్ని ఈ

విశ్వాసము నుండి తొలగించదలచినచో కూడ తొలగించలేదు. అతడు ప్రాణమిచ్చును కాని విశ్వాసము వీడడు. అతడు తన భార్యా పిల్లలను ముక్కలు ముక్కలు చేయడంను అంగీకరించును కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త కారని అనలేడు. ఇదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ ప్రవక్త అను విషయము ఏ వ్యక్తి హృదయములో ప్రవేశించునో అతనికి ఎన్ని కష్టములు వచ్చినను, అతనికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనను వారు (అ) ప్రవక్త అను విషయమును ఎన్నడు తిరస్కరించడు. కాని ఈ విషయము ఎవరి హృదయములో ప్రవేశించలేదో అతడు నాలుకతో ఎంతగా అంగీకరించినను చిన్న తట్టు తగలగానే తిరస్కరించును. కనుక హృదయమును పవిత్రము చేసుకొనుట, దానిని అన్ని రకాల మలినములు, అపవిత్రముల నుండి పవిత్రము చేయుటయే అన్నిటి కంటే ముఖ్యమైన విషయము. ఇటు వైపు మీరు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. బాహ్య కర్మలతో మాత్రమే పని నడవదు. హృదయము పరిశుభ్రము కానంత వరకు, హృదయములో పవిత్రత ఏర్పడనంత వరకు ప్రార్థనలు ప్రార్థనలబడవు. ఉపవాసమును ఉపవాసము (రోజా) అనలేము. హజ్‌ను హజ్ అనలేము. దానమును దానము (జకాత్) అనలేము. హృదయము పరిశుభ్రమైన తరువాత అన్ని విషయములు వాటంతటవే పరిశుభ్రమగును.

**హృదయమును పరిశుభ్రము చేయు మార్గము:**

హృయమును పరిశుభ్రము చేయుటకు గల మార్గములేవి. ఇదొక సుదీర్ఘ అంశము. ఇప్పుడు నా ఆరోగ్యము మంచిగా లేనందున నేను ఎక్కువ ప్రసంగించలేను. కనుక నేను సంక్షిప్తముగా చెప్పుచున్నాను. హృదయమును పరిశుభ్రము చేయు మార్గములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పుస్తకములలో గలవు. నేనిప్పుడు మిమ్ములను నిద్ర నుండి లేపుచున్నాను. ఒక ముఖ్యమైన విషయమును సూచించుచున్నాను. అనంతరం దానిని అందుకొనుట, దానితో ప్రయోజనము పొందుట మీ కర్తవ్యము. తమ తమ హృదయమును

పరిశుభ్రము చేసుకోగలరని నేను మరల చెప్పుచున్నాను.

**హృదయము పరిశుభ్రమైనచో ఏమి జరుగును:**

నేడు మన జమాఅత్ మొత్తం తమ హృదయములను శుభ్రము చేసుకొని, ఏ తట్టు తగిలినా, ఏ ఇబ్బంది, ఏ కష్టము, ఏ ఆపద అతన్ని సత్పధము నుండి తొలగించకుండా శత్రువులే కాదు స్వపక్షము వారితో కూడ ఏ దుఃఖము, బాధ కలిగినా విశ్వాసముల నుండి దూరము కాకూడదు. ఎందుకనగా అతడు మరొకరి కొరకు కాక తన భవిష్యత్తును చక్కదిద్దుకొనుటకు హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించెను. మన జమాఅత్‌లోని సభ్యులందరిలో ఈ విషయము ఏర్పడినచో ప్రస్తుత పరిస్థితి కంటే ఎన్నో రెట్లు మన ప్రగతి వేగవంతమగును. ఎలాగైతే వరదలో పెద్ద పెద్ద భవనములు, గోడలు పడిపోయి, నామరూపాల్లేకుండా పోవునో అలాగే ఆధ్యాత్మిక నదికి ఎదురుగా అవిశ్వాస భవనములు వరుసగా నేలమట్టమగును. హృదయ పరిశుభ్రతతో పాటు బాహ్య పరిశుభ్రత కూడ అవసరము. కనుక ఈ విషయము పట్ల కూడ నిర్లక్ష్యము వహించకూడదు. తమ కర్తవ్యముల ప్రాముఖ్యత, సందర్భానుసారమును మంచిగా అర్థము చేసుకోవలెను.

**నేటి క్లిష్టమైన పరిస్థితి:**

ఇప్పటి పరిస్థితి ఎట్లున్నదనగా ప్రాచీన శిథిల భవనములను తొలగించుచున్నారు. వాటి చోట క్రొత్త పునాదులు వేయబడుచున్నవి. పాత భవనములను నేలమట్టం చేసి క్రొత్తవి నిర్మించుచున్న ఇటువంటి సమయము చాలా క్లిష్టమై, బాధాకరమైయుండును. గృహము క్రొత్తదైనను లేదా పాతదైనను కాలం గడుపుకునేవారుంటారు. వర్షములో ఒక చోట కారినచో వేరే చోట కూర్చుంటారు. వేసవిలో ఎండ, శీతా కాలంలో చలితో తప్పించుకుంటారు. కాని గృహము పూర్తిగా పడిపోయినచో ఎలాంటి ఆధారము యుండదు. అనర్థాల వలన శిథిలమైన ఇస్లాం భవనము నేడు నేలమట్టం చేయబడెను. ఇప్పుడిక నూతన భవనము నిర్మించబడును. శిథిల భవనము పడిపోయినందున నూతన భవనము నిర్మితమగునని

మనకు ఆనందము గలదు. నూతన భవనము నిర్మించుటకు మనము చాలా ఎక్కువ వ్యాకులత, ప్రయత్నము చేయుదుమో అంత కంటే ఎక్కువ మనము ప్రయత్నించవలసిన అవసరమున్నది. అప్పుడు ముస్లిం ప్రభుత్వములుగా చెలామని అగుచున్నవి రెండు మూడే యుండెను. వాటినే ఇస్లాంకు పునాదులుగా భావించేవారు. కాని అవి శిథిల స్థితికి చేరినందున అల్లాహ్ వాటిని నేల మట్టం చేయుచున్నాడు. ఈ విధముగా ముస్లిములను జాగ్రత్త, చైతన్య పరచెను. కాని ఖడ్గము ద్వారా కాక ఆధ్యాత్మిక మార్గములతో ఇప్పుడిక నూతన భవనము నిర్మించబడును. ఇందుకు సన్నద్ధమగుట మన కొరకు ఎంతో అవసరము. వాస్తవానికి ఈ రోజులు ఇస్లాం కొరకు చాలా క్లిష్టమైన, ప్రమాదకరమైన రోజులే. కాని అల్లాహ్ తఆలాను నమ్మే, విశ్వసించేవారికి ఇక నూతన భవనము నిర్మించబడునందున సంతోష సందర్భము కూడ. ఈ భవనమును నిర్మించుటకు శ్రమ, ప్రయత్నము చేయవలసిన అవసరమున్నది.

**ఇస్లాం ప్రగతిపైనే ముస్లిముల ప్రగతి ఆధారపడియున్నది:**

ఇతరులకు దీని పట్ల శ్రద్ధ లేనే లేదు. వారు రాత్రింబవళ్లు ప్రపంచమును పొందుటలోనే నిమగ్నమైయున్నారు. కొంత మేరకు ధర్మము పట్ల శ్రద్ధ కలిగిన వారు కూడ తమ ఆవిష్కరణల మార్గములతో సఫలమగుదుమని అంటారు. అల్లాహ్ తఆలాతో సంధి ఏర్పడి, అల్లాహ్ స్వయముగా దానికి సహాయకునిగా మారనిదే ఏ ధర్మము కూడ ప్రగతి చెందలేదు. వాస్తవానికి ఇస్లాం ప్రగతిపైనే ముస్లిముల ప్రగతి ఆధార పడియున్నది. ఇస్లాం అభివృద్ధి చెందనంత వరకు ముస్లిములు అభివృద్ధి చెందలేరు. వారి సఫలమునకు మరే ఇతర మార్గము లేదు. కాని సామాన్య ప్రజలు దీని పట్ల నిర్లక్ష్యముగా యున్నారు. ఏకైక జమాఅత్ దృష్టి మాత్రమే ఇటు వైపు గలదు. ఆ జమాఅత్ అహ్మదియ్యా జమాఅతే. ఇప్పుడు చూడండి! ఎంత కిష్టమైన సమయమో. ఇస్లాం భవనము సిద్ధమగుటకు ఒక వైపు కోట్లాది కూలీల అవసరమున్నది. కాని మరో వైపు కూలీలు ధర్నా చేయుచున్నారు. మేమిందులో పాల్గొనమని ముస్లిములనబడు వారు

అన్నారు. కనుక ఇంత పెద్ద భవనములోని ఒక మూలకు కూడ సరిపడని కొన్ని లక్షల మంది మాత్రమే యున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎంత శ్రమ, ప్రయత్నము మనము చేయవలసిన అవసరముందో విధితమే.

**ఇది విశ్రాంతి తీసుకోవలసిన సమయము కాదు:**

ఇటువంటి సమయములో ఇంత తక్కువ కూలీలు యున్న ఈ స్థితిలో కూడ వారిలోని కొందరు కాళ్లు చూపుకొని విశ్రాంతి తీసుకొనుటకు కూర్చొనియున్నారు. ఇటువంటి వారికి నేను చెప్పదలచినదేమనగా ఇది విశ్రాంతి తీసుకోవలసిన సమయము లేదా అలసత్వము వహించవలసిన సందర్భము కాక పని చేయవలసిన సమయమిది. ఈ పనిని చేస్తామని మీరు అనేక సార్లు వాగ్దానములు చేసినారు. ఈ వాగ్దానములను పూర్తి చేయు వైపు నేను సూచించుచున్నాను. కనుక నిర్లక్ష్యము, అలసత్వము గల వారు దీనిని వీడగలరు. సఫలము, సార్థకము మీ ముంగిట నిలబడియున్నది. ఈ సఫలము రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో లభించినది. అనంతరం మరల ఇప్పుడు లభించును. ఓ రసూలుల్లాహ్! మేము మంచిగున్నామా లేదా మసీహ్ అనుచరులా ? అని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించగా నాకు తెలియదని వారు సమాధానమిచ్చిరి. అనుచరులకు లభించిన బహుమానముల గురించి నేను వివరించవలసిన అవసరం లేదు. ప్రతి ముస్లిం బాగుగా ఎరుగును. వారికి లభించిన బహుమానములే మీకు లభించవచ్చును. పరమ కారుణ్యమూర్తి ద్వారములు మీ కొరకు తెరువబడినవి. శుభప్రదమైన ఊటలు ప్రవహించుచున్నవి. కాని అల్లాహ్ దయామయ వర్షము పడుచున్న చోట అగ్ని వాన కూడ పడుచున్నది. ఎవరైనా దేని క్రిందికి పోవునో అది అతని మీద పడును. అగ్నిని వీడి నీటి వైపు మన జమాఅత్ ప్రజలు రావలెను. తమను తాము దాని క్రిందికి చేర్చవలెను. ప్రజల హృదయములను జయించుటకు తమలో మార్పును సృష్టించుకొనుము. ఇది ఎంతో కష్టమైన కార్యము. తమలో ఒక ప్రత్యేక మార్పు సృష్టించుకోనంత వరకు అది కాజాలదు.

**లాహొూర్ జమాఅత్‌కు ఉపదేశము:**

లాహొూర్ జమాఅత్ ప్రత్యేకంగా ఇటు వైపు దృష్టి సారించవలెను. ఎందుకనగా ఖాదియాన్ తరువాత కేంద్రము కాగల అర్హత లాహొూర్‌కే గలదు. ప్రతి ప్రాంతము నుండి ప్రజలు లాహొూర్ వచ్చి పోతారు. కనుక ఖాదియాన్ తరువాత ప్రచారము కొరకు ఉపయోగపడే, సహాయపడే స్థలము లాహొూరే. ఇక్కడ అన్ని ప్రాంతాల ప్రజలు గుమికూడుతారు. ఇక్కడి నుండి దేశమంతటా వ్యాపించుతారు. అందుకే ఇక్కడి జమాఅత్ బాధ్యతలు చాలా ఎక్కువైనవి. కాని వీరి నిర్లక్ష్యములు కూడ చాలా ఎక్కువ గానే పెరిగినట్లు నేను చూస్తున్నాను. ప్రజలలో వినయము లేదని దీని అర్థము కాదు. వినయము చాలా అధికముగా యున్నది. కాని వారు సామూహికంగా, సంయుక్తముగా పని చేయరు. ప్రతి ఒక్కరు విడి విడిగా పని చేయుచున్నారు. కనుక నేను మొదటగా ఉపదేశించుచున్నదేమనగా ముందుగా తమ హృదయములను, కర్మలను సంస్కరించుకొనుము. అనంతరం తమ బాధ్యతలను గుర్తించుము. మీరు ఈ బాధ్యతలను సంపూర్ణ రీతిలో నిర్వర్తించినచో నిశ్చయముగా బహుమానములు పొందు ద్వారము మీ కొరకు తెరువబడినదని భావించుము. ఇస్లాం, ఈ సంస్థ అభివృద్ధి కొరకు నిర్విరామంగా సేవలు చేయుటకు అల్లాహ్ తఆలా తామందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

(అల్ ఫజల్ 11 మార్చి 1919)

☆☆☆